ప్రజాశక్తి

బుధవారం 28 ఆగస్టు 2024   8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

కుందేరు వాగుపై

బ్రిడ్జి నిర్మించేందుకు చర్యలు

- వాగు పరివాహక ప్రాంతం ఆక్రమణలకు గురికానీయొద్దు..
- కలెక్టర్ జె.వెంకటమురళి

మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కుందేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటామని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. బాపట్ల మండలం, కావూరి వారిపాలెం వద్ద కుందేరు వాగుపై ఉన్న బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో కలెక్టర్ వెంకటమురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ కలిసి మంగళవారం పరిశీలించారు. అనం తరం రాయల్ మెరైన్ రొయ్యల ఫ్యాక్టరీని పరిశీ లించారు. అక్కడ నుంచి ఎగుమతి అవుతున్న రొయ్యల సరుకు వివరాలను అడిగి తెలుసు కున్నారు. సిబ్బంది భద్రత ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కావూరివారిపాలెం ప్రజలకు అవసరమైన బ్రిడ్జి నిర్మించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. 118 సర్వేనెంబర్ లోని భూమిలో బ్రిడ్జి ఉండడంపై ఆరా తీశారు. బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో దానిని తొలగించి అదే ప్రాంతంలో నూతనం గా బ్రిడ్జి నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాద నలు పంపామన్నారు. రూ.5 కోట్ల నిధులతో ప్రాథమికంగా అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదించామన్నారు. ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మించాల్సి ఉందన్నారు. కుందేరు వాగు ఆక్రమణలకు గురి కావడం, ▶ 2లో

మాజీ ఎమ్మెల్యే డేవిడ్‌రాజుకు

కన్నీటి వీడ్కోలు

7లో

కీలక హామీల ఊసేదీ.?

- ఇంకా దృష్టి పెట్టని పాలకపక్షం
- బదిలీలపై సందిగ్ధంతో పడకేసిన పాలన
- వెలిగొండ, కొత్త జిల్లాలు, పరిశ్రమలపై స్పష్టత కరువు
- వెనుకబడిన జిల్లాగా ప్రకటించినా ప్రణాళికలేవీ.?

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

అధికారంలోకి వచ్చి మూడు నెలలు కావస్తున్నా పాలకపక్షం ఇంకా జిల్లాలో కీలక హామీలపై దృష్టి సారించలేదు. నిధుల్లేకనా? అంటే అదే చర్చ సాగుతోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు సాదాసీదా కార్యక్రమాలతో కాలం గడుపుతున్నారు. ఇంకా చెప్పాలంటే పెళ్లిళ్లు, శుభకార్యాలు, షాపింగ్‌మాల్స్, దుకాణాలు, రెస్టారెంట్లు ప్రారంభం, ప్రైవేటు కార్యక్రమా లకు పరిమితమవుతున్నారు. ఎన్నికలకు ముందు ఏఏ సమస్యలపై పోరాటాలు చేశారో వాటిపై ఇప్పుడు చర్చ లేదు. ఎన్నికల ప్రచారం లో చంద్రబాబు, యువగళం పాదయాత్రలో లోకేష్ ఊరూరా అనేక హామీలు ఇచ్చారు. అవి ఇప్పుడు ప్రస్తావనకు రావడం లేదు. ఒక వేళ ఇతర పార్టీలు గుర్తు చేస్తే అప్పుడేనా? అనే ప్రశ్నలు వేస్తున్నారు పాలకపక్ష నేతలు.. వాటిపై వేగంగా సమీక్షలు లేవు. ఏం చేద్దామనే ఆలోచన కూడా లేదు. అన్నీ దాటవేతలే కనిపిస్తున్నాయి.

జిల్లాస్థాయి సమీక్షలు కూడా జరగడం లేదు. నిధులతో ముడిపడి ఉన్న వాటిని దాదాపుగా తాకడం లేదనే చర్చ సాగుతోంది. మరో వైపు విచారణల పేరుతో గత ప్రభుత్వ హయాంలో జరిగిన కుంభకోణాలు, అక్రమాలపై దృష్టి సారించారు. ఇసుకపై ఏసీబీ అధికారులు తనిఖీలు చేశారు. ఇప్పటివరకూ ఏం జరిగిందంటే డీలర్లను పీకేశారు. డ్వాక్రా యానిమేటర్లను తొలగించారు. చివరికి పాఠశాలల్లో వంటపని చేసే నిరుపేద మహిళలను తప్పించి తమ పార్టీకి చెందిన వారిని పెట్టుకుంటున్నారు. ఈ మూడు నెలల్లో ఇదే ప్రధాన ఎజెండాగా సాగింది. పింఛన్లు పెంపు, అన్నా క్యాంటీన్లు తెరవడం, ధర కొంత తగ్గించి ఉచితం పేరుతో ఇసుక అమ్మకాలు వంటివే జరిగాయి. అధికారుల బదిలీల విషయంలోనూ గందర గోళం నడుస్తోంది. పాలకపక్ష నేతల మధ్య సమన్వయలోపం ఉంది. ఏకాభిప్రాయం లేదు. ఎమ్మెల్యేలు కొందరు అధికారులను సిఫార్సు చేశారు. మంత్రికి తెలియకుండా ఎవరిష్టమొచ్చినట్లు వాళ్లు సిఫా ర్సులు చేయడంతో అంతా గందరగోళంగా మారింది. మంత్రి డోలా వీరాంజనేయస్వామిక, ఎమ్మెల్యేలకు మధ్య దూరం పెరిగిందనే చర్చ అధికారుల్లో నడుస్తోంది. ఫలితంగా పాలన పడకేసింది. పాలనలో నిస్తేజానికి ఇదొక కారణం. ఏ నిర్ణయం తీసుకోవాలన్నా అధికా రులు క్రియాశీలకంగా కనిపించడం లేదు. ఎటూ బదిలీపై వెళతామనే భావనలోనే ఉన్నా రు. ఇక ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఒక్కటీ తెరపైకి రాలేదు. వెలిగొండ ప్రాజెక్టును ఇప్పట్లో కదిలించేలా కనిపించడం లేదు. రూ.1500 కోట్లకు పైగా నిధులు కేటాయిస్తేనే ఇప్పుడు ముందుకు సాగుతోంది. నిర్వాసితులకు ప్యాకేజీలు, పునరావాసం, భూసేకరణకు చెల్లింపులు ఇలా భారీగా నిధుల ▶ 2లో

'మూగ' వేదన.!

- మూడు రోజులుగా సంతలో నీళ్లు, గడ్డి లేక గేదెల అవస్థలు..
- సంత నిర్వహణలో కొనసాగుతున్న 'రాజకీయం'
- మామూళ్ల మత్తులో పట్టించుకోని అధికార యంత్రాంగం

సంతలో ఉన్న పశువులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రస్తుత పరిస్థితులు వాతావరణం పట్టి గంట పాటు మంచినీళ్లు తాగకపోతే మనిషి పరిస్థితి ఆసుపత్రిపాలు ఒక తప్పడం లేదు. కానీ ఆ పశువులకు మాత్రం మూడు రోజుల నుంచి నీళ్లు లేక మేతలేక ప్రాణం తీసేందుకు రవాణా చేయలేక అక్కడ ఎండలో మగ్గిపోతుంటే పట్టించుకోవలసిన అధికార యంత్రాంగం మాత్రం మామూలుగా మత్తులో ఊగిపోతూ ఆ సంత దగ్గరికి వెళితే ఏమైద్దోనని అధికారులు ఒక శాఖకు తెలియకుండా మరొక శాఖ ఏమీ తెలియనట్లు వ్యవహరిస్తున్న సంఘటన శింగరాయకొండలో చోటు చేసుకుంటుంది.

శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలో పశువుల సంత ఉంది. గతంలో మూలగుంటపాడు గ్రామపంచాయతీలో ఉన్న ఈ సంత అప్పట్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రచ్చ కారణంగా శింగరాయకొండ గ్రామ పంచాయతీలోకి చేరింది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఈ సంత విషయం రోజుకో మలుపు తిరుగుతోంది. చివరకు గత మూడు రోజుల నుంచి సంతలోనే పశువులు ఉండటం చర్చగా సాగుతుంది. ఈ పశువులు వందల సంఖ్యలో ఇక్కడ ఆగి ఉన్నాయి. కారణం ఏమిటనేది తెలియదు. సంత నిర్వహిస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తుల్లో ఒకరికొకరికి పడక ఈ రచ్చ జరుగుతోందనే చర్చ సాగుతోంది. ఈ సంత విషయంలో ప్రస్తుతం నెల్లూరు జిల్లాకు చెందిన ఓ మంత్రి తాము అధికార పార్టీకి చెందిన వ్యక్తులమని, ఆ మంత్రికి అనుచరులమని చెప్పుకుంటూ.. ఈ సంత ఇక్కడే కొనసాగుతుందంటున్నారు. మరికొందరేమో ఈ సంత విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య రచ్చ సాగుతోందని చెబుతున్నారు. వాస్తవంగా ఈ సంత వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సాగాల్సి ఉది. రాజకీయ నాయకులు తమ బలగాలతో ఈ సంతను ప్రైవేటుగా మార్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు ఈ సంత ద్వారా వారానికి రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ సంత విషయంలో జోక్యం చేసుకోవలసిన అధికార యంత్రాంగం మాత్రం ఆ పశువులతో తమకెం దుకంటూ నెల మామూళ్లు పుచ్చుకొని వదిలేస్తు న్నారు. వారానికి ఒకసారి ఇక్కడ నుంచి పశు వులు చెన్నై, కేరళ రాష్ట్రాలకు లారీల్లో తరలించుకొని పోతున్నా పశుసంవర్ధక శాఖ అధికారులు మాత్రం ఆ సంత ఎక్కడ ఉందో తమకు తెలియదు అన్న రీతిలో ఉన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు మాత్రం ఏదో అలా వసూలు చేసుకుని వది లేస్తున్నారు. ఆదివారం నాడు ▶ 2లో

ఒంగోలులో హెల్మెట్ ధరించి.. పోలీసుల బైక్ ర్యాలీ..

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

ఎస్పీ దామోదర్

7లో

జిజిహెచ్‌కు చేరిన ఆడశిశువు

- ఆడబిడ్డ విక్రయంపై కేసు నమోదు
- విచారణకు బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పొన్నలూరుకి చెందిన ఏడు రోజుల ఆడబిడ్డ తిరిగి ఒంగోలు జిజిహెచ్ హాస్పిటల్‌కు చేరింది. ఓ తల్లి తనకు అప్పుడే పుట్టిన బిడ్డను ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో ఖమ్మం జిల్లాకు చెందిన వారికి రూ.10 వేలకు అమ్మిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఖమ్మం జిల్లాలో ఉన్న ఆడ బిడ్డను పోలీసులు కనుగొని ఒంగోలు జిజిహెచ్‌కు చేర్చారు. ఆడ బిడ్డ విక్రయాన్ని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ బత్తుల పద్మావతి సుమోటోగా తీసుకొని విచారణకు ఆదేశించారు.

పొన్నలూరు గ్రామానికి చెందిన ఓ మహిళ స్త్రీ, శిశు సంరక్షకురాలిగా విధులు నిర్వహిస్తోంది. భర్త నుంచి విడిపోయిన ఆ మహిళ మరొకరితో సహజీవనం సాగిస్తూ గర్భం దాల్చింది. ఆమె ఈ నెల 21న నెల్లూరు జిల్లా కందుకూరు ఏరియా ఆసుపత్రిలో ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడ నుంచి ఒంగోలు జిజిహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతున్న క్రమంలో తమ ఆడబిడ్డను విక్రయిస్తానని, పక్కన ఉన్న వారితో చెప్పటంతో వారు తెలిసిన బంధువులకు సమాచారం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం ప్రాంతానికి చెందిన వారు ఒంగోలు వచ్చి ఆడబిడ్డను రూ.10 వేలు ఇచ్చి తీసుకెళ్ళారు. ఈ వార్త ప్రసార మాధ్యమాలలో రావటంతో జిజిహెచ్, ఐసిడిఎస్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలో మహిళ జిజిహెచ్ నుంచి వెళ్లిపోయింది. సిడిపిఒ ఫిర్యాదు మేరకు పొన్నలూరు పోలీస్ స్టేషన్‌లో జీవో ఎఫ్ఐఆర్ నమోదైంది. పోలీసులు ఖమ్మం వెళ్లి ఆడబిడ్డను ఒంగోలు జిజిహెచ్‌కు తీసుకొచ్చారు. కేసును ▶ 2లో

కీలక హామీల ఊసేదీ.?

(మొదటిపేజీ తరువాయి)

అవసరాలున్నాయి. అందుకే దాన్ని పక్కన బెట్టేశారు. నిదానంగా చూద్దామనే ఆలోచనలో పాలకపక్ష నేతలున్నారు. కనిగిరి, దొనకొండ వద్ద పరిశ్రమలపైనా ఉలుకూపలుకూ లేదు. వాటిని ఎన్నికల్లో పెద్దఎత్తున హామీలు ఇచ్చారు. జిల్లా డెయిరీకి పూర్వవైభవం తెస్తామన్నారు. ప్రస్తుతం గుజరాత్‌కు చెందిన అమూల్‌కు జిల్లా డెయిరీని అప్పగిస్తే వాళ్లూ సజావుగా నడపడం లేదు. జిల్లా డెయిరీ మూతపడగా పాలపొడి ఫ్యాక్టరీ శిథిలమవుతోంది. ఇంకా ఇరిగేషన్ ప్రాజెక్టులు, తాగునీరు, డ్రైనేజీలు, రహదారులు, వివిధ రంగాల్లో చేపట్టాల్సిన పనులకు తాలూకు ఇచ్చిన హామీలు ఏవీ వినిపించడం లేదు. టిడ్కో ఇళ్లు కూడా పూర్తిచేసే చర్యలు చేపట్టడం లేదు. ఇక సచివాలయ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. నూతనంగా నిర్మించిన భవనాలకు చెల్లింపులు నిలిచిపోయాయి. ఏ పనులు చేపట్టాలన్నా నిధులదే పెద్ద సమస్యగా మారింది. ఇప్పటికే అమలులో ఉన్న పథకాలు కొనసాగించడానికే ఆపసోపాలు పడాల్సి వస్తోంది. జిల్లాను వెనుకబడిన జిల్లాల జాబితాలో చేర్చారు. అభివృద్ధికి ప్రణాళికలు ఏమటనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇక సూపర్‌సిక్స్ పథకాలు కూడా ఇంకా ఆచరణలోకి రాలేదు. అప్పుడే ఆదాయ మార్గాలపై దృష్టి సారించారు. గ్రానైట్ రవాణా రంగంలో తీవ్రమైన పోటీ నడుస్తోంది. రవాణా లారీల వ్యవహారం పాలకపక్ష నేతల మధ్య పంచాయితీలు నడుస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోంది. గత ప్రభుత్వంలో కొనసాగినట్లే కొన్ని రంగాల నుంచి వసూళ్లు యథాతథంగా నడుస్తున్నాయి. పాలనలో కూటమి మార్క్ అనేది స్పష్టంగా కనిపించడం లేదనే చర్చ ఉంది. చివరికి మద్యం కూడా జగన్ బ్రాండ్లే నడుస్తున్నాయి. అక్టోబర్ వరకూ ఇదే పాతవిధానమే అమలులో ఉంటుంది. ఏదేమైనా పాలనలో వేగంతో పాటు జిల్లాలో కీలక హామీలపై దృష్టి సారించాలనే చర్చ సాగుతోంది.

జిజిహెచ్‌కు చేరిన ఆడశిశువు

(మొదటిపేజీ తరువాయి)

ఒంగోలు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఏడు రోజుల ఆడ బిడ్డను జిజిహెచ్ పురిటి బిడ్డల వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నారు.

విచారణకు బాలల హక్కుల కమిషన్ ఆదేశం

ఒంగోలు జిజిహెచ్‌లో ఆడబిడ్డ విక్రయంపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ బత్తుల పద్మావతి స్పందించారు. ఈ ఘటనపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని జిల్లా బాలల హక్కుల పరిరక్షణ అధికారిని ఆదేశించారు. జిల్లా బాలల హక్కుల పరిరక్షణ అధికారి దినేష్ కుమార్ జరిగిన ఘటనపై ప్రాథమిక నివేదికను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దినేష్ కుమార్ ప్రజాశక్తితో మాట్లాడుతూ పొన్నలూరుకి చెందిన ఆడబిడ్డను ఒంగోలు జిజిహెచ్‌లో ఉంచి వైద్యం అందిస్తున్నామన్నారు. బిడ్డ కావాలని తల్లి అడిగితే.. విచారించి అప్పగిస్తామని తెలియజేశారు.

కుందేరు వాగుపై బ్రిడ్జి నిర్మించేందుకు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

వాగు భూమిలోనే కొందరు వ్యక్తులు పంటలు సాగు చేయడంపై కలెక్టర్ ఆరా తీశారు. వాగు పరివాహక ప్రాంతం ఆక్రమణలకు గురికాకుండా సర్వే చేసి సరిహద్దు రాళ్లు వేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీవో జి రవీందర్, జలవనరుల శాఖ ఈఈ మురళికృష్ణ, డిఇ సుబ్బారావు తదితరులు ఉన్నారు.

మండాది శ్రీనివాసరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక సుజాతనగర్‌లోని అపెక్స్ హైస్కూల్ స్కూల్ ఫౌండర్ చైర్మన్, కీర్తిశేషులు మండాది శ్రీనివాసరెడ్డి వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద మంగళవారం పలువురు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కార్పొరేటర్ మలగా రమేష్, చిరంజీవి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అడుసుమల్లి వెంకట్రావు, పాఠశాల కరస్పాండెంట్ కె శివకోటిరెడ్డి, జెసిఐ మాజీ జోన్ ప్రెసిడెంట్ శేఖర్‌బాబు, జానుడి లిటరేచర్ అండ్ ఆర్ట్స్ డైరెక్టర్ నూకతోటి రవికుమార్ ఉన్నారు. ఇదే వేదికపై విద్యార్థి ఎన్నికలలో విజయం సాధించిన అభ్యర్థులచే ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్రస్థాయిలో జరిగిన రెజిలింగ్ ఛాంపియన్‌షిప్‌లో గెలుపొందిన క్రీడాకారులను సన్మానించి గోల్డ్ సిల్వర్ బ్రాంజ్ మెడల్స్‌ను, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెస్సార్ లైబ్రరీని కూడా ప్రారంభించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉద్యోగ బదిలీల్లో పారదర్శకత పాటించాలి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

ప్రభుత్వ ఉద్యోగుల బదిలీల్లో పారదర్శకత పాటించాలని ప్రజలు కోరుకుంటున్నారు. రెవెన్యూ శాఖలో ఉద్యోగ బదిలీలు నిర్వహించినట్లుగా పంచాయతీరాజ్, వివిధ శాఖల్లో బదిలీల ప్రక్రియ ప్రారంభమవుతుండగా వాటిని కూడా జిల్లా స్థాయి, డివిజన్ స్థాయిలలో బదిలీలు నిర్వహించాలని కోరుకుంటున్నారు. ఇప్పటి వరకు ఒకే నియోజకవర్గంలో ఆయా మండలాల్లో విధులు నిర్వహిస్తున్న వ్యక్తులు పైరవీలు చేస్తూ స్థానిక నాయకులను ప్రసన్నం చేసుకుంటూ స్థానిక ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులతో సిఫార్సు లెటర్లు అందుకొని తమ స్థానిక మండలాల్లో, గ్రామాల్లో విధులు నిర్వహించే విధంగా ప్రయత్నాలు చేస్తుండడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రక్షాళన దిశగా పరిపాలనను కొనసాగించాంటే డివిజన్ నుంచి డివిజన్‌కు బదిలీలు జరిగితే తప్ప సుపరిపాలన అందించలేరని డిప్యూటీ సిఎం, పంచాయతీ రాజ్, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కన్న గ్రామ స్వరాజ్య కలలు నెరవేరవని విశ్లేషకులు భావిస్తున్నారు.

హెల్మెట్‌పై అవగాహన

ప్రజాశక్తి-మద్దిపాడు: ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని బి శివరామయ్య సూచించారు. మండల కేంద్రమైన మద్దిపాడులో పోలీసు సిబ్బంది ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించి ప్రజల్లో అవగాహన కల్పించారు. కార్లు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

'మూగ' వేదన.!

(మొదటిపేజీ తరువాయి)

జరగాల్సిన సంత.. మంగళవారం అయినా పూర్తికాలేదు. పశువులను తరలించకుండా సంతలోనే ఉంచారు. ఆ మూగజీవులకు నీళ్ళ, గడ్డి కూడా ఇవ్వలేదు. దీంతో పశువులు ఎండకి ఎండుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. మూడు రోజుల నుంచి ఈ వ్యవహారం ఇక్కడ జరుగుతుంటే ఏ శాఖకు చెందిన కూడా అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడని పరిస్థితి ఉంది. నోరు లేని ఆ మూగ జీవాలు తమ బాధ ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి. అధికారులు స్పందించి.. ఆ పశువులకు గడ్డి, నీళ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

CHANGE OF NAME

I, **Kotha Krishna Reddy** (Old Name) S/o **Sankar Reddy** residing at H.No: 2-47, KAMDUKURU Mandalam Sri Ranga Raja Puram, Prakasam District, Andhra Pradesh- 523105 India, have changed my name to **Kotha venkata Krishna Reddy** (New name) S/o **Sankar Reddy**

Here after my name is known as **Kotha venkata Krishna Reddy** S/o **Sankar Reddy**

In the Court of VIII Addl District Judge, Ongole.

A.S.No. 102/ 2023

Between :

P. Venkata Bharatha Sarma - Appellant

Vs

P. Hanumantharao (Died) and others - Respondents

To,

R2) **PalukuruVenkata Krishnamohan,** S/o **Papaiah,** Lingasamudram vil/mandal, Prakasam Dt.

R10) **Palukuru Kusuma,** W/o Late **Hanumantharao,** DNo. /223, Near HP Gas Company, Mulaguntapadu, Singarayakonda Mandal, Prakasam Dt. అనువారికి,

ఈ నంబరున అప్పీలెంట్ మీపై అప్పీలు దాఖలు చేసియున్నందుకు మీకు నోటీసు నిమిత్తం వాయిదా **తే30-09-2024ది.** కి వేయబడియున్నది. ఆ దినము **పగలు 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై, ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు,

యన్. యస్. కిరణ్ కుమార్,

పి.వెంకటేశ్వర్లు,

అప్పీలెంట్ తరుపు న్యాయవాదులు, ఒంగోలు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన ప్రకాశం జిల్లా, మద్దిపాడు మండలం, దొడ్డవరప్పాడు గ్రామ కాపురస్తురాలు కుమ్మరి విజయ కుమార్ భార్య సువార్త గారు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్థిని నా క్లయింటు 2009వ సం.ములో ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం, గుండువారి లక్ష్మీపురం నివాసస్తుడైన గుండు లక్ష్మీకాంతయ్య గారి కుమారుడు గుండు ఉగ్రయ్య అను వద్ద నుండి విక్రయ స్వాధీన పత్రము ద్వారా కొనుగోలు చేసి, నా క్లయింటు స్వాధీనానుభవములో గల ఆస్థి ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం, గోనుగుంట గ్రామ సర్వే నెం.1089/ 4ACలో య.5-50 సెంట్ల వ్యవసాయ భూమి అయివున్నది. సదరు ఆస్థి నాక్లయింటుకు చెందినది. కావున ఎవరైనా నాక్లయింటుకు తెలియకుండా విక్రయ స్వాధీన పత్రములు గానీ, అగ్రిమెంట్లు గాని చేసుకొనిన యెడల అవి నా క్లయింటుకు బద్ధపరచవు. సదరు భూమి మీద ఎవరికైనా ఆక్షేపణలు ఉన్న యెడల క్రింది అడ్రస్సుకు వారం రోజుల లోపు తెలియపరచవలయును. లేని యెడల తదుపరి మా క్లయింటు జరుపు చర్యలకు బాధ్యత వహించగలరు.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం, గోనుగుంట గ్రామములో నేను విక్రయం పొందిన స.నెం. 1089/ 4AC రులో య.5-50 సెంట్ల భూమికి హద్దులు :-

తూర్పు : గొర్రెముచ్చు ముసలయ్య

దక్షిణం : గంగుల మాలకొండయ్య

పడమర : లక్క బాలకోటయ్య

ఉత్తరం : పూనాటి లక్ష్మి నారాయణ

యీ హద్దులలోని య.5-50 సెంట్లు మెట్టభూమి.

ఇట్లు

సుంకర వెంకట రంగయ్య,

అడ్వకేట్, జిల్లా కోర్టు ఎదురు,

గ్రౌండ్ ఫ్లోర్ గోల్డెన్ టవర్స్, ఒంగోలు,

ప్రకాశం జిల్లా,

సెల్ : 9949535789.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO : 200/2019

గద్దల షాలేంరాజు ..వాది

వర్సస్

షేక్ రహమతుల్లా .. ప్రతివాది

To

షేక్ రహమతుల్లా తండ్రి పీరావాలి,
వయస్సు 50 సంవత్సరాలు, ముస్లిం,
కొంగలవీడు రోడ్డు, గిద్దలూరు గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 28-08-2024వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు

తేదీ : **24-08-2024** ఇట్లు

శ్రీ బి.డి గిరి,

శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్.

వాది పరం అడ్వకేట్స్,గిద్దలూరు.

IN SOLVENCY NOTICE

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P.NO : 9/2023

Between :-

కొల్లూరి శ్రీనివాసరావు ..... పిటిషనరు

V/s

చుండూరి. శ్రీనివాసరావు వగైరాలు ... రెస్పాండెంట్లు

(R8)

To,

కొల్లా మల్లిఖార్జునరావు S/o వెంకన్న బొడ్డురాయి సెంటర్, కుంకలమర్రు (Pachur DMC)

(R12)

To,

అనిశెట్టి శంకర్ S/o రాఘవరావు కుంకలమర్రు (Pachur DMC)

పై నెంబరు I.Pలోనే రెస్పాండెంట్సు అయిన మీకు నోటీసులు ఏన్నిసార్లు పంపిననూ , జారీ కానందున, శ్రీకోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ఈ దినపత్రిక నోటీసు ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది:28-08-2024వ తేదీఉదయం 10:30 ని.లకు పై కోర్టులో మీరు గాని, మీ అడ్వకేటు ద్వారా కానీ హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియ జేసుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా తేదీ: 28-08-2024

ఇట్లు

కొల్లా నరేంద్ర కుమార్

పిటిషన్ తరుపు న్యాయవాది,

పర్చూరు

Call No:94406 38201

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.ఎస్.నెం:48/2023

దోర్నాల నరసారెడ్డి ... వాది

వర్సెస్

మువ్వ రవణ ... ప్రతివాది

To

మువ్వ రవణ భర్త వెంకటేశ్వర్లు,
కూరగాయల మార్కెట్, మున్సిపల్ ఆఫీస్ ఎదురు,
మార్కాపురం గ్రామం & మండలం,
ప్రకాశం జిల్లా.

నోటీసు

మీరు వాది వద్ద అప్పు తీసుకొని మీరు వాది పేరున వ్రాయించి ఇచ్చిన ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం వాది శ్రీ కోర్టు వారి నందు పై నెంబరు దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు పై దావాను తేదీ:06-09-2024 నకు వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం గం.10:30 నిమిషములకు మీరు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టువారి ముందు హాజరై పై దావాలో మీ అభ్యంతర ములు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావాను శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ:06-09-2024

పొదిలి

తేదీ:23-08-2024 ఇట్లు

ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ.బీఎల్,

వాది తరపు అడ్వకేట్,

పొదిలి, ప్రకాశం జిల్లా.

సెల్:9440202059.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఇ.పి.నెం:1/2023

ఓ.ఎస్.నెం:32/2018

గుండవరపు బ్రహ్మయ్య ...డి.హెచ్.ఆర్./వాది

వర్సెస్

జగన్నాథం యోగయ్య ...జె.డి.ఆర్/ ప్రతివాది

To,

జె.డి.ఆర్,
జగన్నాథం యోగయ్య, తండ్రి వీరయ్య,
రామాపురం గ్రామం, పొదిలి మండలం,
ప్రకాశం జిల్లా.

నోటీసు

డి.హెచ్.ఆర్/ వాది డిక్రీ బాకీ మొత్తం రాబట్టుకొనుటకు గాను జెడిఆర్ కు చెందిన భూమి జప్తు చేసి వేలం వేయించి పైకం రాబట్టుకొను నిమిత్తం పై నెంబర్ ఇ.పి. దాఖలు చేసి ఉన్నారు. సదరు ఇ.పి.లో మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున తేదీ:05-09-2024నకు వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం గం.10:30 నిమిషములకు మీరు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టువారి ముందు హాజరై పై నెంబరు ఇ.పీలో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల పై నెంబరు ఇ.పి.ని శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ :05-09-2024

పొదిలి

తేదీ :23-08-2024 ఇట్లు

ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ.బీఎల్,

డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్,

పొదిలి, ప్రకాశం జిల్లా.

సెల్:9440202059.

పూర్తి కాకుండానే ప్రారంభించారు..

- రూ.25 కోట్లతో ఏరియా వైద్యశాల నిర్మాణం
- సగం పనులు కూడా పూర్తి కాని వైనం
- ఎన్నికల్లో లబ్ధి కోసం హడావిడిగా ప్రారంభం
- సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్న రోగులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలో రూ.25 కోట్ల వ్యయంతో ప్రభుత్వ వైద్యశాల నిర్మాణం చేపట్టారు. నిర్మాణం పూర్తి చేయకుండా, వైద్యశాలలో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఎన్నికల ముందు హడావిడిగా ప్రారంభించారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు గత ప్రభుత్వ హయాంలోని ప్రజాప్రతినిధులు చేసిన నిర్వాకం ఇది. దీంతో ఆసుపత్రికి

చిరుజల్లులకే బురదమయమైన వైద్యశాల ప్రాంగణం

చిరుజల్లులకే బురదమయమైన వైద్యశాల ప్రాంగణం

వచ్చిన రోగులు సౌకర్యాలు లేక వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రూ.కోట్లలో బిల్లులు పెండింగ్‌లో పెట్టేయడం, ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చకపోవడంతో యర్రగొండపాలెంలోని వంద పడకల ఏరియా వైద్యశాల పరిస్థితి దయనీయంగా మారింది. రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఓటర్ల మెప్పు పొందేందుకు నాటి ప్రజాప్రతినిధులు, నాయకులు ఎన్నికల వేళ రూ. 25 కోట్లతో ఆసుపత్రి నిర్మిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. దీంతో గుత్తేదారులు కొంతమేర పనులు చేపట్టగా వాటి బిల్లులు రూ.కోట్లలో పెండింగ్‌లో ఉండిపోయాయి. సగం పనులు కూడా పూర్తి కాకుండానే వైద్యశాఖ ఉన్నతాదికారులు హడావుడి చేసి భవనం స్వాధీనం చేసుకోవడం విస్మయానికి గురిచేసింది. నిబంధనలకు విరుద్ధంగా శిలాఫలకాలు సైతం వేయడం విమర్శలకు తావిచ్చింది.

అపరిశుభ్రంగా ఆసుపత్రి ప్రాంగణం

వైద్యశాల గదుల్లో శానిటరీ, విండో గ్రిల్స్ పనులతో పాటు ప్రాంగణం వైపు సీసీరోడ్డు, భవనం చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోలేదు. దీంతో చిరు జల్లులకే ప్రాంగణమంతా బురదమయంగా మారి వైద్యశాల మొత్తం అపరిశుభ్రంగా తయారవుతోంది. యర్రగొండపాలెం పట్టణంలోని ప్రధాన డ్రైనేజీ నీరంతా వైద్యశాలలోకి చేరడం ఆందోళన కలిగిస్తోంది. రెండు భవనాలను కలుపుతూ వైద్యశాల పైకప్పునకు జాయింట్ వేసిన గుత్తేదారుడు కింద గదుల్లో మాత్రం అట్టలు ఏర్పాటు చేసి మమ అనిపించారు. కొన్నిచోట్ల శానిటరీ పనులు ఇంకా మిగిలిపోయే ఉన్నాయి. దీంతో రోగులు సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే ఆరు బయట కూర్చోడానికి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వ్యాధులు తగ్గించుకోవడానికి ఆసుపత్రికి వెళ్లే రోగులు ప్రాంగణమంతా మురికి కుపంగా మారి దుర్వాసన వస్తుండడంతో కొత్త రోగాలు వస్తాయెమోనని భయపడుతున్నారు. సౌకర్యాలు కల్పించాలని రోగులు కోరుతున్నారు. వైద్యశాలలో అసౌకర్యాలపై వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్‌య దేవర యాదిద్యను వివరణ కోరగా పెండింగ్ పనులకు సంబంధించి వివరాలు, సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించినట్లు తెలిపారు. ప్రాంగణంలో నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

అరెస్టు చేసిన నిందితులతో పోలీసులు

గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్టు

21 కిలోల గంజాయి, 2 ఆటోలు స్వాధీనం

ప్రజాశక్తి-టంగుటూరు

ఆటోల్లో గంజాయి తరలిస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుండి 21 కిలోల గంజాయి, 2 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన టంగుటూరు టోల్‌ప్లాజా సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం జరిగింది. శింగరాయ కొండ ఎస్ఐ చావా హజరత్తయ్య తెలిపిన వివరాల మేరకు.. అనకాపల్లి జిల్లా, నర్సీపట్నం, రవనపల్లి గ్రామానికి చెందిన గొర్లి గంగునాయుడు గంజాయి అక్రమ రవాణా చేస్తుంటాడు. ఒడిస్సాలోని కొందరి నుండి గంజాయిని కొనుగోలు చేసి ఆటోల ద్వారా బెంగుళూరు తరలించి అక్కడ చెంచునారాయణ రెడ్డి అనే వ్యక్తికి అమ్ముతుంటాడు. ఈ క్రమంలో బెంగుళూరుకు చెందిన నాగరాజు కునిగల్ రంగప్ప, కర్ణాటకు చెందిన మంచినపల్లి రివన రవి కుమార్ అను వారితో కలిసి రెండు ఆటోల్లో గంజాయి తరలిస్తుండగా టంగుటూరు టోల్‌ప్లాజా సమీపంలో జాతీయ రహదారి నుండి టంగుటూరు వెళ్లే సర్వీస్ రోడ్డులో శింగరాయకొండ సిఐ హజరత్తయ్య, టంగుటూరు ఎస్ఐ వి.నాగమల్లీశ్వరరావు చాకచక్యంగా పట్టుకున్నారు. ముగ్గురినీ అరెస్టు చేశారు. 21 కిలోల గంజాయి, రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపరచిన శింగరాయకొండ సిఐ చావా హజరత్తయ్య, టంగుటూరు యస్ఐ నాగమల్లీశ్వరరావుని టంగుటూరు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ దామోదర్ అభినందించారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న టిప్పర్

నేటి నుంచి అవగాహన కార్యక్రమాలు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

నేటి నుండి సెప్టెంబర్ 9 వరకు పీఎం జన్‌మెన్ ఐఈసి కాంపెయిన్ కార్యక్రమం మండలంలోని అన్ని చెంచుగూడెంలలో జరుగుతుందని ఇంచార్జి ఎంపీడీవో వై.నాగేశ్వర ప్రసాద్ తెలిపారు. 27న చెన్నపాలెం, 28 గారపెంట, 29 గండిబాయి గూడెం, 1, 30వ తేదీన గండిబాయి గూడెం 2, 31వ తేదీన కోమరోలు, సెప్టెంబర్ 3న మర్రివేముల, 4వ తేదీన సింగుపల్లి, 5వ తేదీన పుల్లలచెరువు, 6వ తేదీన ఆర్ ఉమ్మడివారం, 7వ తేదీన మురికిమళ్ల, 8వ తేదీన అక్కపాలెం, 9వ తేదీన తెల్లగట్ల, 10వ తేదీన మల్లపాలెం, యంద్రపల్లి చెంచుగూడెంలలో కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తప్పక హాజరు కావాలన్నారు.

యర్రగొండపాలెంలో పారిశుధ్య చర్యలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని శివాలయం వీధిలో పారిశుధ్య పనులు చేపట్టారు. వర్షం కురిస్తే నీరు రోడ్డుపైనే నిలిచి దోమలకు నిలయంగా మారి దుర్వాసన వెదజల్లుతోంది. పాదచారులకు అసౌకర్యంగా మారుతోంది. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి ఈదుల రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్మికుల చేత నీరు నిల్వ ఉండకుండా ఉండేందుకు పేరుకు పోయిన చెత్తా చెదారం, మట్టి తదితర వాటిని తొలగించేలా చర్యలు చేపట్టారు. పారిశుధ్యాన్ని మెరుగు పరిచారు. ఈ సందర్భంగా ఈదుల రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో మరో నాలుగైదు వీధులలో ఈ సమస్య ఉందన్నారు. ఉపాధి హామీ నిధులతో ఈ వీధులలో డ్రైనేజీ, రహదారి సమస్యలు పరిష్కరించి స్వచ్ఛ యర్రగొండపాలెంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు.

పారిశుధ్య పనులు చేస్తున్న దృశ్యం

వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి

ప్రజాశక్తి కంభం-రూరల్

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై బి.నరసింహారావు అన్నారు. మంగళవారం ద్విచక్ర వాహనదారులకు, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా రోడ్డు ప్రమాదాలలో హెల్మెట్లు ధరించకపోవడం వల్లనే అత్యధిక శాతం మృతి చెందుతున్నారని తెలిపారు. కంభం ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ సిబ్బందితో పాటు మాజీ సైనికుల సంఘం నాయకులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: హెల్మెట్ లేకుండా వాహనాలు నడప రాదని ఎస్సై రవీంద్రారెడ్డి అన్నారు. బుధవారం బస్టాండ్ సెంటర్లో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి ప్రాణనష్టం

శింగరాయకొండలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

కొమరోలులో అవగాహన కల్పిస్తున్న పోలీసులు

జరగకుండా కాపాడతాయని తెలిపారు.

కొమరోలు: కొమరోలు మండలంలో జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు గిద్దలూరు రూరల్ సర్కిల్ సీఐ రామ కోటయ్య ఆధ్వర్యంలో హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమం, బైకు ర్యాలీ నిర్వహించారు. టూ వీలర్స్ వాహనాలు నడిపే వారు కచ్చితంగా హెల్మెట్లు ధరించాలని, హెల్మెట్లు ధరిస్తే రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు రూరల్ సీఐతో పాటు కొమరోలు ఎస్సై మధుసూదన్ రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శింగరాయకొండ: వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని సిఐ సిహెచ్ హజరత్తయ్య, ఎస్ఐ బి.మహేంద్ర అన్నారు. మంగళవారం హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా పోలీసులు హెల్మెట్ ధరించి వాహనాలు నడిపి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైటర్ షేక్ షాకీర్ తదితరులు ఉన్నారు.

ఫిల్లింగ్ స్టేషన్‌కు స్థలం పరిశీలన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం సోమరాజుపల్లి గ్రామంలో మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఫిల్లింగ్ స్టేషన్ కోసం భూములు పరిశీలించారు. సోమరాజుపల్లిలో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ కృష్ణపట్నం పోర్ట్ నుంచి హైదరాబాద్ వరకు పెట్రోల్ పైప్‌లైన్ ఏర్పాటులో భాగంగా ఫిల్లింగ్ స్టేషన్ నిర్మించనున్నారు. ఇందుకు గాను సర్వే నెం. 470/3లో య.0.61సెంట్ల స్థలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఆ భూములకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఒంగోలు ఆర్డీవో సుబ్బారావు, తహశీల్దార్ టి.రవి, ఆర్ఐ ప్రవీణ్, విఆర్వో వెంకటాద్రి, సర్వేయర్లు ఉన్నారు.

భూములు పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ

ఇసుక టిప్పర్లు పట్టివేత

ప్రజాశక్తి -మద్దిపాడు

అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు టిప్పర్లను ఎస్సై బి.శివరామయ్య పట్టుకున్నారు. మంగళవారం మండల కేంద్రమైన మద్దిపాడులో ఒంగోలు వైపు వెళ్తున్న టిప్పర్లను తనిఖీ చేయగా ఇసుక తరలిస్తున్న పోలీసులు గుర్తించారు. దీనిపై మైనింగ్ అధికారులకు సమాచారం అందజేసి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక టిప్పర్లను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

నేడు ఓబుల్ రెడ్డి కళాశాలలో జాబ్‌మేళా

ప్రజాశక్తి - బేస్తవారిపేట

స్థానిక కందుల ఓబుల్ రెడ్డి డిగ్రీ కళాశాలలో బుధవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కందుల ఓబుల్ రెడ్డి తెలిపారు. ఈ జాబ్‌మేళాలో అమెజాన్, బ్లూ స్టార్, పేమెంట్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, టెక్ మహీంద్రా, ఫ్లిప్‌కార్ట్, బిగ్ బాస్కెట్, ఇన్‌స్టా కార్ట్, హంటర్ డవ్ గ్లాస్ కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు హాజరై ఉద్యోగాలు పొందాలని కోరారు.

అపుస్మా నూతన కార్యవర్గానికి ఎన్నికైన సభ్యులు

అపుస్మా అధ్యక్షులుగా 'తేళ్ల'

ప్రజాశక్తి - పర్చూరు

ఎపి ప్రవేటు స్కూల్స్ అన్ ఎయిడెడ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) నియోజకవర్గ అధ్యక్షునిగా మండలంలోని నాగులపాలెంకు చెందిన తేళ్ల వెంకటరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎవి సుబ్బారావు అధ్యక్షతన పర్చూరులో మంగళవారం జరిగిన సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుని కృష్ణంశెట్టి రామకోటేశ్వరరావు, కార్యదర్శి చిలుకూరి శ్రీధరరావు, కోశాధికారి శ్రీనివాసరావు, సభ్యులు ఆంజనేయులు, లక్ష్మయ్య చౌదరి ఎన్నికైనట్లు తెలిపారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల డైరెక్టర్లు పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ చేసిన కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి

విద్యార్థులకు సభ్యత్వం మంజూరు

ప్రజాశక్తి - సంతమాగులూరు

విద్యార్థులు గ్రంథాలయాల ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని, ప్రతి విద్యార్థి గ్రంథాలయ సభ్యత్వం కలిగి ఉండాలని గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో 2023 - 24 వార్షిక సంవత్సరన తనిఖీ మంగళవారం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని రికార్డులన్నీ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం ఒంగోలు రిటైర్ డిప్యూటీ కలెక్టర్ పి పేరయ్య సంతమాగులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయ సభ్యత్వం కల్పించారు. కార్యక్రమంలో గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కరరెడ్డి, ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు, ఇన్‌చార్జి హెచ్‌ఎం సుబ్బారావు పాల్గొన్నారు.

విశ్రాంత హెడ్ కానిస్టేబుల్ మృతి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మొండితోక జాన్ (88)

పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం గురువాయ పాలెం గ్రామానికి చెందిన మొండితోక జాన్ (88) 50ఏళ్ల క్రితం పర్చూరు, మార్టూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించారు. ఆయన సేవలకు గుర్తుగా ఉత్తమ పోలీసుగా ఉన్నతాధికారుల నుంచి అవార్డులు అందుకున్నారు. 1995లో మార్టూరులో హెడ్ కానిస్టేబుల్‌గా ఉద్యోగ విరమణ చేసి స్థానికంగా స్థిరపడ్డారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తన స్వగృహంలో మృతి చెందారు. ఆయన మృతికి విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు సంతాపం ప్రకటించారు. నరసరావుపేట మండలం గురవాయపాలెంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు, కోనంకి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న మొండితోక లేవి తెలిపారు.

సెల్ టవర్ నిర్మాణ సంస్థపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సెల్‌టవర్ నిర్మాణం నిలిపేయాలని కోరుతూ వినతి పత్రం అందజేస్తున్న పెద్దపల్లి గ్రామస్తులు

భట్టిప్రోలు పంచాయితీలోని అద్దేపల్లి దళితవాడలో ఫెయిత్ టెంపుల్ వెనక నిర్మిస్తున్న 5జి ప్రవేటు సెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వ వద్దని తహశీల్దారు, పంచాయతీ కార్యాలయాల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పి మనోజ్ కుమార్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ఇచ్చిన జిఒ నెంబర్ 334, 1994 చట్టంలో చేసిన నిబంధనలు ప్రకారం స్థానిక పంచాయతీ అనుమతి లేకుండా సెల్ టవర్ నిర్మాణానికి సమీపంలో ఇంటి యజమానుల అనుమతి లేకుండా ఎలాంటి సెల్ టవర్ నిర్మాణాలు చేపట్టకూడదని అన్నారు. గ్రామస్తులు వ్యతిరేకిస్తుంటే అక్రమంగా నిర్మిస్తున్న 5జి సెల్ టవర్ సంస్థ తమకు అనుమతిలు ఉన్నాయని అబద్ధాలు చెప్పి నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రజల నివాస ప్రాంతాలకు 300 నుండి 500 మీటర్ల దూరంగా నిర్మించాల్సిన 5జి సెల్ టవర్‌ను ఇళ్ల దగ్గర 20 మీటర్ల దూరంలో నిర్మించడం వల్ల వచ్చే రేడియేషన్‌తో పిల్లలు, ప్రజలు అనారోగ్యంకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. క్యాన్సర్, తలనొప్పి, మతి మరుపు, చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. భవిష్యత్ తరాలు సంతాన సామర్థ్యం కోల్పోయే ప్రమాదం ఉందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయని అన్నారు. ప్రతి రోజు కూలీ పనిచేసుకుని జీవనం సాగించే పేదలు హాస్పిటల్స్ ఖర్చులు భరించలేరని అన్నారు. దళిత వాడలోని ప్రజల ఆరోగ్యం దృష్ట్యా సెల్ టవర్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వ వద్దని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మురగుడు సత్యనారాయణ, నాగమల్లేశ్వరరావు, దానియేలు, కిరణ్, ఏసోబు, ఎలీషా, జార్జి, ప్రతాప్, ప్రసన్న కుమార్, సిద్దు పాల్గొన్నారు.

రూ.50వేల పుస్తకాలు బహూకరణ

ప్రజాశక్తి - నగరం

పుస్తకాలు బహుకరిస్తున్న అనగాని హరికృష్ణ

స్థానిక వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనగాని హరికృష్ణ కళాశాల్లోని పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఎన్ఈటి, జెఈఈ మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన రూ.50వేల విలువైన పుస్తకాలను పేద విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సహృదయంతో కళాశాల లైబ్రరీకి మంగళవారం బహుకరించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఈ పుస్తకాల ద్వారా పేద విద్యార్థుల ఉన్నత చదువులకు కావలసిన జ్ఞానాన్ని పొంది ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకునే విధంగా అవకాశాన్ని కల్పించారని చెప్పారు. కళాశాల వైస్ ప్రెసిడెంట్ నర్రా వెంకటకృష్ణ ప్రసాద్ చేతుల మీదగా పుస్తకాలను లైబ్రరీకి అందజేశారు. ఈ పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఎంతో ఖర్చు పెట్టి బయట కోచింగ్ తీసుకునే అవకాశాలు లేని విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరీక్షల్లో ఉన్నత మార్కులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పూషడపు వెంకటనారాయణ, కళాశాల సూపరింటెండెంట్ అమరేష్‌రెడ్డి, ఇంటర్మీడియట్ ఇంచార్జ్ ప్రిన్సిపల్ అనగాని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లాలో గంజాయి, మద్యం, ఇసుక అక్రమ రవాణాను కట్టడి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ తుషార్ డూడీ పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో వాహన తనిఖీలు, లాడ్జిలు, హొటల్‌లు, దాబాలు, రెస్టారెంట్లను తనిఖీలు చేయడం వల్ల ఆర్థిక నేరాలు తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు."పల్లెనిద్ర" కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు అంకితభావంతో నిర్వహించాలన్నారు. సందర్భంగా ఆలయ హుండీ, ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులను ఛేదించి ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి 6.7 కేజీల వెండి, 10 ద్విచక్ర వాహనాలను రికవరీ చెయ్యడంలో విశేష కషి చేసిన సీసీఎస్ డిఎస్పి పి జగదీష్ నాయక్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి ప్రేమయ్య, ఐటీ కోర్ ఎస్ఐ నాయబ్ రసూల్, చుండూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎఎస్ఐ రాజ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ టి సూర్య ప్రకాష్, సీసీఎస్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ పి వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ కె చిరంజీవి, సిహెచ్ నవీన్, బి వాసు, ఎస్ కోటేశ్వర రెడ్డి, ఐటీ కోర్ కానిస్టేబుల్ కె రామును అభినందించి నగదు బహుమతిని, ప్రశంసా పత్రాలను అందజేశారు. సమావేశంలో టిపి విఠలేశ్వర్, టి మురళీ కష్ణ, జి రామాంజనేయులు, పి జగదీష్ నాయక్, ఎఆర్ డిఎస్పి ఎస్ చంద్రమోహన్, ఎస్‌బి సిఐ జి నారాయణ, డిసిఆర్బి సీఐ బాల మురళీకష్ణ, జిల్లాలోని సిఐలు, అర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవాలి

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులతో మాట్లాడుతున్న రాజా సాల్మాన్

షాడోస్, వైఎ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజి ఆధ్వర్యంలో విద్యార్థినుల నైపుణ్యత పెంచుకోవడానికి ఆన్లైన్ యాప్‌ను షాడోస్ సంస్థ అధినేత రాజా సాల్మన్ మంగళవారం పరిచయం చేశారు. ఈ యాప్‌లో యూనిసెఫ్, ఎన్ఐఐటి రూపొందించిన సర్టిఫికెట్ కోర్సెస్ కలవని, ఉచితం పాస్పోర్ట్ టు ఎర్నింగ్ యాప్‌లో డిజిటల్ ప్రొడక్టివిటీ కోర్స్ బై ఎన్ఐఐటి ఫౌండేషన్, ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ ఫౌండేషన్ కోర్స్, ఫైనాన్స్ లిటరసీ కోర్స్ బై యూనిసెఫ్ అండ్ విక్రమ శిలా కలదని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ జి నీలా కుమారి మాట్లాడుతూ విద్యార్థులకు ఇది ఒక మంచి అవకాశమని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో షాడోస్ సంస్థ సిబ్బంది డి భాగ్యలక్ష్మి, కళాశాల సిబ్బంది ఐ సుగుణ కుమారి, చరిత్ర అధ్యాపకులు వి మీనా కుమారి, కామర్స్ అద్యాపకురాలు కె రోహిణి, మైక్రోబయాలజీ అద్యాపకులు ఎస్‌కె ఖరీఫ్ పాల్గొన్నారు.

యానిమేటర్లతో మాట్లాడుతున్న అశోక్ బాబు

యానిమేటర్లకు అండగా ఉంటాం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గత పదిహేనేళ్ల నుండి గ్రామ సమాక్య సంఘాల్లో విఒఎలుగా, యానిమెటర్లగా విధులు నిర్వహిస్తున్న కొందరిని వైసిపి సానుభూతిపరులనే కారణంతో విధులు నుండి తొలగించి కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తున్నారని వైసిపి ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు ఆరోపించారు. యానిమేటర్ల తొలగింపు సమస్యను ఆయనకు చెప్పడంతో ఆయన స్పందించారు. కలెక్టర్ కార్యాలయానికి బాధితులతో కలసి మంగళవారం వెళ్లారు. గ్రామ సమాక్య సంఘం పిడిని కలిసి మాట్లాడారు. గ్రామ సమాక్య సంఘం గ్రూపు సభ్యులను విచారించి మెజారిటీ సభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని విధులలోకి తీసుకోవాలని కోరారు. అలా జరగని పక్షంలో ప్రజా పోరాటం చేస్తానని హెచ్చరించారు. అనంతరం యానిమేటర్ల సమస్యలపై పిడికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ డివి లలిత కుమారి, మల్లేశ్వరరావు, సిరాజుద్దిన్, వైసిపి నాయకులు, యామేటర్లు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న మహిళా క్లబ్ ప్రతినిధులు

వైద్యశాల సిబ్బందికి దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - రేపల్లె

ప్రముఖ విద్యావేత్త, స్వర్గీయ లయన్ దాసరి స్వతంత్ర ప్రసాద్ 5వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న 15 మంది సిబ్బందికి మంగళవారం దుప్పట్లు పంపిణీ చేసినట్లు మదర్ తెరిసా మహిళా యునెస్కో క్లబ్ కన్వీనర్ దాసరి ఝాన్సీ లక్ష్మి తెలిపారు. దాసరి స్వర్ణ ప్రసాద్ మాస్టర్ విద్యా రంగంలోనే కాకుండా సేవా రంగంలోనూ అనేక సేవలు అందించారని అన్నారు. ప్రజల ఆదరణ అభిమానాన్ని పొందారని తెలిపారు. ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రభుత్వ వైద్యశాల్లోని పారిశుద్ధ్య సిబ్బందికి దుప్పట్లు అందజేసినట్లు తెలిపారు. మహిళా యునెస్కో క్లబ్ ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహిళా యునెస్కో క్లబ్ కన్వీనర్ దాసరి ఝాన్సీ లక్ష్మి, సభ్యులు ఆస్మా కె శ్రీలక్ష్మి, డాక్టర్ పృధ్వీతేజ, ఆస్పత్రి స్టాఫ్ నర్స్ ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు.

వైద్యుల రక్షణకు సమగ్ర చట్టం తేవాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కోల్‌కత్తాలోని ఆర్‌జికర్ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలుపై చోటు చేసుకున్న అత్యాచారం, హత్య ఘటనపై దేశ వ్యాప్తంగా డాక్టర్లు, జూనియర్ డాక్టర్ల నుంచి నిరసనలు, ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఆందోళనలు, నిరసనలు చూస్తే డాక్టర్లు అభద్రతా వాతావరణం, సురక్షితంగా లేని పరిస్థితుల్లో పని చేస్తున్నారో వెల్లడవుతుంది. ప్రజలు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై ప్రతి దశలోనూ నిజాలను బయటకు రాకుండా తొక్కి పట్టేందుకు ఎలా ప్రయత్నిస్తున్నది తేటతెల్లమవుతుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించి వైద్య సిబ్బంది రక్షణకు సమగ్ర చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉంది.

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు (ఫైల్)

ప్రాణాలకు రక్షణ లేదు

డాక్టర్ అనిల్ కుమార్
ప్రభుత్వ వైద్యులు,యర్రగొండపాలెం

ప్రజల ప్రాణాలను కాపాడుతున్న డాక్టర్ల ప్రాణాలకు రక్షణ లేకపోవడం దుర్మార్గం. కోల్‌కత్తాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి. ఈ కేసును విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి. మహిళలకు రక్షణ కల్పించే విధంగా కట్టుదిట్టమైన చట్టాలు చేయాలి.

నిందితులను కఠినంగా శిక్షించాలి

డాక్టర్ వి శ్యామల, ప్రభుత్వ వైద్యులు, యర్రగొండపాలెం

కోల్‌కత్తా జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి. ప్రాణం పోసే వైద్యుల ప్రాణాలు తీయడం అన్యాయం. రోజురోజుకు దేంలో మహిళలపై అత్యాచారం పెరిగిపోతుంది. ప్రత్యేక చట్టాన్ని తెచ్చి వైద్యులకు, మహిళలకు రక్షణ కల్పించాలి.

మహిళలకు రక్షణ లేకుండా పోయింది

డాక్టర్ కృష్ణారెడ్డి, ప్రభుత్వ వైద్యులు, యర్రగొండపాలెం

దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి. మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, మూలాల నిర్మూలనకు జస్టిస్ వర్మ కమిటీ సిఫార్సులను అమలు చేయాలి. ఆసుపత్రులలోని క్యాజువాలిటీ, ఐసియులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి. బయట నుంచి ఆసుపత్రికి వచ్చే వ్యక్తులపై నిఘా పెట్టాలి

సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి

- డాక్టర్ బి.రాము
జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ కోశాధికారి, ఒంగోలు

వైద్యులు పనిచేసే ప్రదేశాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి. కోల్‌కత్తాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దుర్మార్గం. నిందితులపై ఇప్పటి వరకూ చర్యలు చేపట్టకపోవటం దారుణం. ఆసుపత్రులలోని క్యాజువాలిటీ, ఐసియులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి. బయట నుంచి ఆసుపత్రికి వచ్చే వ్యక్తులపై నిఘా పెట్టాలి. వైద్యుల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెంట్రల్ ప్రొటెక్షన్ ఫోర్స్ చట్టాలను రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలి.

వైద్యుల రక్షణ బాధ్యత ప్రభుత్వాలదే

డాక్టర్ బి.శృతి, జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు, ఒంగోలు

ప్రభుత్వ వైద్యులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే. దేశంలో కోల్‌కత్తా లాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి. కోల్‌కతా హత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలి. వైద్యుల రక్షణ కోసం సెంట్రల్ ప్రొటెక్షన్ ఫోర్స్ చట్టం చేస్తామని కేంద్ర ప్రభుత్వం ఎప్పటి నుంచో చెబుతుంది. అయినప్పటికీ నేటికీ చట్టం చేయలేదు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నేరం చేసే వారికి భయం కలిగించేలా చట్టాలు అమలు చేయాలి.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తాం

మంత్రులు డాక్టర్ స్వామి, గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-మార్కాపురం

మాట్లాడుతున్న మంత్రి స్వామి

టిడిపి కూటమి ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను తప్పక పరిష్కరిస్తుందని రాష్ట్ర మంత్రులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. స్థానిక మాధవీ గ్రాండ్ ఇన్‌లో ఎపియు డబ్ల్యుజె జిల్లా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎ.సురేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ జర్నలిస్టులకు బీమా సౌకర్యంతో పాటు అందరికీ నివేశన స్థలాలు, అక్రిడిటేషన్‌లు ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా మీడియా ప్రతినిధులు పనిచేయాలని కోరారు. అబద్దాలను నిజాలుగా, ఊహాజనితమైన కథనాలు రావడం సరికాదన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధి అజెండాతో ముందుకు వెళుతుందన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ మాగుంట కుటుంబం జర్నలిస్టులకు ఎప్పటికీ అండగా ఉంటుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షుడు ఐవి.సుబ్బారావు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళతామని చెప్పారు. జర్నలిస్టులపై కేసులు ఎత్తివేయాలని, జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, బిఎన్.విజయ్‌కుమార్, ముత్తుముల అశోక్‌రెడ్డి, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఎంఎం.కొండయ్య యాదవ్, టిడిపి రాష్ట్ర నాయకులు దామచర్ల సత్య మాట్లాడారు. జర్నలిస్టులకు అండగా నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎన్‌వి. రమణ, కనకయ్య, మూల అల్లూరిరెడ్డి, సురేష్‌రెడ్డి, వెంకట్, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, సిపిఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య, సిపిఐ ఏరియా కార్యదర్శి అందె నాసరయ్య, ఎంఎంసి మాజీ ఛైర్మన్ డివి.కృష్ణారెడ్డి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మంపాల్గొన్నారు.

మత్తు, మాదక ద్రవ్యాలతో

దేశ ప్రగతికి ప్రమాదకరం

ప్రజాశక్తి-మార్కాపురం

మాట్లాడుతున్న డాక్టర్ శేషుకుమార్

యువత మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు బానిసలు కావడం దేశ ప్రగతికి ప్రమాదక రమని స్టూడెంట్ యాక్టివిటీ క్లబ్ సమన్వయకర్త డాక్టర్ ఎం.శేషు కుమార్ తెలిపారు. స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాల డ్రగ్ నిరోధక కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శేషుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. భారతదేశం గొప్ప యువశక్తి గల దేశమన్నారు. ప్రపంచ జనాభాలో మన దేశ యువశక్తికి ప్రత్యేక గుర్తింపు, గౌరవం ఉందన్నారు. అగ్రదేశాలన్నింటి లోనూ ఉద్యోగాలలోనే కాక వ్యాపార, వాణిజ్య రంగాలలో భారతీయ యువతకే అధిక ప్రాధాన్యత ఉందని వరించారు. విదేశీ నాగరికతల తాలూకు విశృంఖలత మన దేశ యువతను పెడదారి పట్టించడం విచారకరమన్నారు. డ్రగ్స్ నిరోధక కమిటీ కళాశాల కన్వీనర్ ఎం. రాఘవేంద్ర మాట్లాడుతూ మత్తు బలహీనతలు యువతలో తొలుత సరదాగా ప్రారంభమవుతాయన్నారు. సిగరెట్, ఆల్కహాల్, గంజాయి, కొకైన్, హెరాయిన్ బానిసలుగా మారుస్తాయన్నారు. వీటి వలన మనిషి విచక్షణ కోల్పోయి మృగంలా ప్రవర్తిస్తాడన్నారు. అనేక సాంఘిక విద్రోహలకు కారకులవుతారని తెలిపారు. అందుకే ప్రభుత్వం చొరవ తీసుకుని యువతను జాగృతం చేస్తున్నదని వివరించారు. బహి రంగంగా మద్యపానం, మాదక ద్రవ్యాల వినియోగం నేరమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ విద్యార్థులు బాధ్యతతో మెలుగుతూ మాదక ద్రవ్య వినియోగ విషయాలను తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న ఎంపీ మాగుంట

నూతన దంపతులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు రాంనగర్ 2వ లైన్‌కు చెందిన కొత్తమాసు శ్రీనివాస్ కుమార్, శ్రీదేవి కుమార్తె రమ్య, అల్లుడు సాయిరాజ్‌కు ఇటీవల వివాహమైంది. అందులో భాగంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి నూతన దంపతలను ఆశీర్వదించారు. శ్రీనివాస్ కుమార్ నివాసంలో ఎంపీ మాగుంట మంగళవారం ఆశీర్వదించి శుభాకాంక్షలు తులిసానేజ అనంతరం శ్రీనివాస్ కుమార్ కుటుంబ సభ్యులు ఎంపీ మాగుంటను ఘనంగా సత్కరించారు.

నేడు జాబ్‌మేళా

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం సబ్ ఎంప్లాయిమెంట్ కార్యాలయం, కెఎల్ గ్రూప్ ఆధ్వర్యంలో బుధవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ టి. చందన తెలిపారు. స్థానిక మెప్మా కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ జాబ్‌మేళా జరగనున్నట్లు ఆమె తెలిపారు. అమెజాన్ కంపెనీలో ప్యాకింగ్, పికింగ్, స్కానింగ్, లోడింగ్, అన్లోడింగ్ సెక్టార్‌లలో వివిధ రకాల ఖాళీలను భర్తీ చేసేందుకు ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. ఐటిఐ, డిప్లమో, టెన్త్, ఇంటర్‌మీడియట్, డిగ్రీ పూర్తి చేసిన వారు జాబ్ మేళాకు హాజరు కావచ్చునని పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థులకు జీతం నెలకు రూ.16,975, టేక్ హెూం, ఉండడానికి నివాసము, రవాణా ఖర్చులు ఇస్తారని తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ కోరారు.

బైకు ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

హెల్మెట్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ద్విచక్ర వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ చౌడయ్య తెలిపారు. ద్విచక్ర వాహచోదకులకు హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ మంగళవారం బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చౌడయ్య మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల అనుకోకుండా జరిగే ప్రమాదాల నుంచి ప్రాణాలతో సురక్షితంగా బయట పడవచ్చని తెలిపారు. అనుకోకుండా జరిగే ప్రమాదాల్లో ప్రాణాలు పోతే కుటుంబ సభ్యులు మొత్తం ఇబ్బందులు పడతారని తెలిపారు. అలాంటి పరిస్థితులు ఏ కుటుంబానికి రాకూడదని తెలిపారు. బైకుపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరకూ తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కొంత మంది వాహనచోదకులు హెల్మెట్‌ను బండికి తగిలించి వాహనాలు నడుపుతున్నట్లు తెలిపారు. అలా కాకుండా హెల్మెట్ తలకు రక్షణగా ఉండాలన్నారు. వాహనచోదకులకు అవగాహన కల్పించి ఆ తర్వాత హెల్మెట్ లేని వారికి జరిమానా విధిస్తామని ఎస్ఐ తెలిపారు. వాహన చోదకులు తప్పని సరిగా రహదారి నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాసరావు, మూర్తి, కమలుద్దీన్, ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విరాళం చెక్కు అందజేస్తున్న దాత నారాయణ

అన్నా క్యాంటీన్‌కు రూ.10 వేల విరాళం

ప్రజాశక్తి - అద్దంకి

రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆకలి తీర్చడమే లక్ష్యంగా అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసిందని పురపాలక కమిషనర్ ఎం సత్యనారాయణ అన్నారు. మండలంలోని కొటికలపూడి పంచాయతీ పరిధిలోని తిమ్మారెడ్డిపాలెం గ్రామానికి చెందిన గాలి నారాయణ పట్టణంలోని అన్నా క్యాంటీన్ నిర్వహణకు రూ.10వేల విలువైన చెక్కును పురపాలక కమిషనర్‌కు కొటికలపూడి పంచాయతీ సర్పంచి ఆధ్వర్యంలో స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

టూటౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన నాగ భూషణం

టూటౌన్ సీఐగా నాగభూషణం

ప్రజాశక్తి - చీరాల

చీరాల రెండవ పట్టణ సిఐగా నాగభూషణం మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన సీఐ సోమశేఖర్ బదిలీపై కొండేపి వెళ్లడంతో ఆయన స్థానంలో నాగభూషణం నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ఆయనకు స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాది మహ్మద్‌రఫి

చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - అద్దంకి

మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయవాది షేక్ మహ్మద్‌రఫి, ఎం ప్రకాష్ మాట్లాడారు. హైకోర్టు ఆదేశాల మేరకు రాజ్యాంగం ఆవశ్యకత, రాజ్యాంగంలో పొందుపర్చిన ప్రాథమిక హక్కులు, ప్రాథమిక బాధ్యతలు గురించి విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థి దశనుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛ, సమానత్వం, ఉచిత న్యాయ సహాయం, విద్యార్థులకు ఉచిత ప్రాథమిక నిర్బంధ విద్య, ఫోక్సో చట్టం వంటి అంశాలపై అవగాహన కలిగించారు. విద్యార్థినులు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంట నిల్వలో జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి - అద్దంకి

ప్రస్తుతం ఎన్నో కష్టాలు, నష్టాలు, అవరోధాలను అధిగమించి రైతులు పండించిన పంటను జాగ్రత్తగా నిల్వ చేసుకోవాలని వ్యవసాయాధికారి వెంకటకృష్ణ సూచించారు. కొన్నిసార్లు అశాస్త్రీయంగా నిల్వ చేయడం వల్ల కీటకాలు, ఎలుకలు ఇతర కారణాలతో నిల్వ చేసిన పంట నష్టపోయే ప్రమాదం ఉంటుందన్నారు. మన ప్రాంతంలో పంట అనంతర ఆహార ధాన్యాల్లో 5శాతంగా ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా రైతులు ధాన్యాన్ని విత్తనం కోసం గానీ, అధిక ధరలు వచ్చినప్పుడు అమ్ముకోవడం కోసం కానీ నిల్వ చేస్తుంటారు. ఈ నిలువ చేసిన ధాన్యాన్ని పురుగులు ఆశించి నష్టపరుస్తుంటాయి.

పురుగుల వల్ల కలిగే నష్టం

గింజ బరువు తగ్గడం, నాణ్యత లోపిస్తుంది. పురుగు పట్టిన ధాన్యాన్ని శిలీంద్రాలు ఆశిస్తే ధాన్యం రంగు మారుతుంది. రుచి, వాసన మారిపోతే తినడానికి ధాన్యం పనికిరాదని అన్నారు. నాణ్యతతో పాటు మొలక శాతం తగ్గిపోతుందని తెలిపారు. ప్రొటీన్లు, పోషక విలువలు తగ్గిపోతాయని అన్నారు. మార్కెట్లో ధర పలకదని అన్నారు.

ధాన్యం నిల్వలో ఈ జాగ్రత్తలు తీసుకోవాలి

కోతల సమయంలో ధాన్యంలో తేమ 24శాతం వరకు ఉంటుంది. అందుకే ధాన్యాన్ని నిల్వ చేసే ముందు తేమ 14శాతం ఉండేటట్లుగా ఎండలో అరబెట్టిన తర్వాత నిల్వ చేయాలి. వేరు శనగలో 7శాతం కన్నా తక్కువ తేమ ఉండేలా బాగా ఎండబెట్టిన తర్వాత నిల్వ చేయాలని తెలిపారు. తేమ అధికంగా ఉండే పంటకు పురుగు తొందరగా పడుతుంది. నిల్వ చేసే ముందు గోదాములను శుభ్రపరచాలి. గతేడాది పంట తాలూకా మిగిలిపోయిన

నిల్వ చేయడానికి సిద్ధం చేసిన ధాన్యం

ధాన్యాన్ని తొలగించాలి. ఒక వేళ పురుగు పట్టి ఉంటే ఒక లీటరు మలాథియాన్ ద్రావణాన్ని 100 లీటర్ల నీటిలో కలిపి 100 చదరపు మీటర్లకు 5లీటర్ల చొప్పున పిచికారీ చేయాలి. లేదా 50 గ్రాముల డెల్టామిత్రిన్‌ను 3 లీటర్ల నీటికి కలిపి 100 చదరపు మీటర్లకు పిచికారీ చేయాలి. వీలైనంత వరకు కొత్త సంచుల్లో ధాన్యం నిల్వ చేయాలి. పాత సంచులను వాడేటప్పుడు పాతధాన్యం, క్రిమికీటకాలు లేకుండా శుభ్రపరచి ఎండపెట్టాలి. చిరుగులుంటే కుట్టి పెద్ద డ్రమ్ములో ఉంచి ఒక అల్యూమినియం ఫాస్ఫైడ్ బిళ్ళను వేసి డ్రమ్ము నుంచి గాలి బయటకు పోకుండా సీలుచేసి వారం రోజుల తరువాత ఆ గోతాలు తీసి వాడాలి. ధాన్యం నింపిన బస్తాలను నేలకు, గోడలకు తగలకుండా తేమ లేని పొడి ప్రదేశంలో చెక్క బల్లల మీద ఉంచాలి. లాటుకు లాటుకు మధ్య 2 నుండి 3 అడుగుల దూరం ఉండేలా చూసుకోవాలి. దీనివల్ల పురుగు ఉన్నదీ, లేనిదీ పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవచ్చు. నిల్వ ఉన్న పాత ధాన్యాన్ని కొత్త ధాన్యంతో కలపరాదు. 100 కిలోల ధాన్యానికి 2 కిలోల వేపగింజల పొడిని కలిపితే బియ్యపు చిలక తదితర పురుగులు ఆశించవు. పుచ్చు పురుగు తప్ప ఇతర పురుగులేవీ వేరుశనగ కాయలను నిల్వ ఉంచిన హాని చేయలేవు. వేరుశనగ గింజలు తీసి నిల్వ ఉంచడం కంటే కాయలుగానే నిల్వ చేయడం సురక్షితం. గోదాములను ఎత్తైన ప్రదేశంలో నిర్మించాలి. తేమ లోపలికి చొరబడకుండా జాగ్రత్త వహించాలి. గోదాము నేలలు, గోడలు, పైకప్పులు బీటలు లేకుండా చూడాలి. వీలైతే గోడలకు సున్నం లేదా రంగులను వేయించాలి. గోదాం లోపల, బయట పురుగు మందులను పిచికారీ చేయాలి. గోదాముల కిటికీలు, తలుపులకు ఖాళీలు, రంధ్రాలు లేకుండా చేయాలి. ఎలుకలు ప్రవేశించ కుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అపరాలను జనపనార సంచుల్లో కాని, పాలిథీన్ అమర్చిన గోనె సంచుల్లో కాని, నైలాన్ సంచుల్లో కాని నిల్వ చేయాలి. సంచుల్లోని గింజలు రంగు మారుతుందా, ముక్కువాసన వస్తుందా, బూజు పడుతుందా అనే విషయాలను ప్రతి 15 రోజుల కొకసారి పరీక్షించాలి.

ధాన్యం నిల్వకు మరికొన్ని సూచనలు

గోదాముల్లో నిలువచేసిన ధాన్య రక్షణకు టన్నుకు 3గ్రాముల అల్యూమినియం ఫాస్ఫైడ్ బిళ్ళలను 1 నుండి 2 వరకు ఉపయోగించాలి. లేక 140 బిళ్ళలను ప్రతి 100 క్యూబిక్ మీటర్ల స్థలానికి ఉపయోగించి ప్లాస్టిక్ కవరుతో కప్పి ఉంచాలి. ఇథలిన్ డైబ్రోమైడ్ 5 మిల్లీలీటర్లు ఒక క్వింటాలు ధాన్యానికి, 3 మిల్లీలీటర్లు ఒక క్వింటాలు అపరాలకు ఉపయోగించి గాలి వెలుపలికి పోకుండా 7 రోజుల వరకు జాగ్రత్తపడాలి. ధాన్యానికి వేపాకు పొడిని కలిపి నిల్వ చేస్తే పురుగుల నుంచి కాపాడుకో గలుగుతామని అన్నారు.

ప్రజలను చుట్టుముట్టిన జ్వరాలు

- వైద్యుల కొరతతో ఇబ్బందులు పడుతున్న రోగులు
- సూపరింటెండెంట్ రావడమూ అంతంత మాత్రమే

వైద్యశాల్లో పరీక్షల కోసం వేచిఉన్న జ్వరపీడితులు

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక కమ్యూనిటి హెల్త్ సెంటర్ జ్వరాల రోగులతో నిండిపోయింది. వైరల్, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలతో రోగులు ఆసుపత్రి బాట పడుతున్నారు. ఆసుపత్రిలో ఒక్క వంకాయలపాడు గ్రామం నుండే 40 మంది వరకు జ్వర పీడితులు ఉన్నట్లు వైద్యశాల సిబ్బంది తెలిపారు. ఇటీవల తీవ్ర జ్వరంతో గుంటూరులో చికిత్స పొందుతూ వంకాయలపాడుకు చెందిన ఓ మహిళ మృతి చెందడంతో ఇక్కడ డాక్టర్లు అప్రమత్తం అయ్యారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేశారు. దీంతో పాటు సాధారణ రోగాలతో బాధపడుతున్న ప్రజలు నిత్యం అనేక మంది ఆసుపత్రి బాట పడుతూనే ఉన్నారు. ఇక్కడ నర్సుల కొరతతో పాటు డెంటిస్ట్, గైనెకాలజిస్ట్, అనస్తీషియా వైద్యులు వారానికి మూడు రోజులు మాత్రమే రావడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సూపరింటెండెంట్ ఆసుపత్రిలో అందుబాటులో ఉండటం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. దోమలు చేరకుండ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే విష జ్వరాలు రావని వైద్యురాలు జె సౌమ్య తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే అశ్రద్ధ చేయకుండ సమీప ఆసుపత్రి వైద్యులను సంప్రదించాలని కోరారు.

వైద్యశాల్లో పరీక్షల కోసం వేచిఉన్న జ్వరపీడితులు

రైతులను వెంటాడుతున్న సాగునీటి కష్టాలు

ప్రజాశక్తి - నగరం

మండలంలోని పూడివాడ, తాడివాక వారిపాలెం గ్రామస్తులు ప్రస్తుతం సాగునీటి కష్టాలను ఎదుర్కొంటున్నారు. వెల్లటూరు చెనల్ నుండి ఈదుపల్లి బ్రేక్ ఉపకాలువకు నీటి విడుదల చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వర్షాలతో పుష్కలంగా రిజర్వాయర్లు నిండినప్పటికీ నీటి విడుదల ఆలస్యం కావడంతో సాగు నీరు అందలేదు. నాట్లు పడక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోసిన నారు 40 రోజులైనా నాట్లు వేయలేని పరిస్థితి రైతులను ఆవేదనకు గురి చేస్తుంది. ఈ సమస్యపై రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి సకాలంలో సాగు నీరు అందించాలనే ఆదేశాలు జారీ చేసినప్పటికీ నేటికీ నీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వర్షాలు రావాల్సిందేనని చెప్పి నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నీళ్లులేక ఎండిపోతున్న నారుమడి

ప్రతిభా అవార్డుకు చందలూరు హైస్కూల్ ఎంపిక

ప్రజాశక్తి - పంగులూరు

జిల్లా క్రీడా ప్రతిభా అవార్డుకు చందలూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం చందలూరి గిరిజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డుకు రాష్ట్రంలోని 130 పాఠశాలలను ఎంపిక చేశారని తెలిపారు. అందులో చందలూరు ఉన్నత పాఠశాల ఉండటం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ప్రముఖ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం ఆగస్టు 29న దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడా ప్రతిభ అవార్డులను స్పోర్ట్స్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డులను ఏర్పాటు చేసిందని అన్నారు. క్రీడా ప్రతిభావార్డులకు రాష్ట్రంలోని మూడు పాఠశాలలను ఎంపిక చేయగా జిల్లా క్రీడా ప్రతిభా అవార్డులకు 130 పాఠశాలలను ఎంపిక చేశారని అన్నారు. ఆ 130 పాఠశాలల్లో చందలూరు హైస్కూల్ ఉండటం మనందరికీ గర్వకారణమని తెలిపారు. ఈ అవార్డుకు ఎంపిక అవ్వటానికి కారణమైన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె ప్రతిమ, హెచ్‌ఎం చందలూరు గిరిజను ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, బోధ నేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు అభినందించారు.

గుండెపోటుతో సొసైటీ మాజీ అధ్యక్షుడు మృతి

ప్రజాశక్తి - సంతమాగులూరు

దరియా హుస్సేన్(54)

మండలంలోని కొమ్మాలపాడు సొసైటీ మాజీ అధ్యక్షులు దరియాహుస్సేన్ (54) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన 2019 నుండి వైసీపీ నాయకుడిగా పనిచేశారు. వైసిపి ప్రభుత్వ కాలంలోనే కొమ్మాలపాడు సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. గత సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడంతో గత జూలై నెల 11న సొసైటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గ్రామంలో వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నారు. దీంతో కొమ్మాలపాడులోని ముస్లిం కాలనీలో విషాద చాయలు అలుముకున్నాయి. దరరియా హుస్సేన్ మృతి పట్ల పలువురు వైసిపి, టిడిపి నాయకులు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి..

- జిల్లా ఎస్‌పి ఎఆర్ దామోదర్
- విద్యార్థులు, యువత డ్రగ్స్ దరి చేరొద్దు
- హెల్మెట్ తప్పనిసరన్న నటుడు రఘు బాబు
- ఒంగోలులో ఉత్సాహంగా బైక్ ర్యాలీ

మాట్లాడుతున్న ఎస్‌పి ఎఆర్ దామోదర్, సినీ నటుడు రఘు బాబు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఎస్‌పి ఎఆర్ దామోదర్ పేర్కొన్నారు. విద్యార్థులు, యువవ డ్రగ్స్ జోలికి పోవద్దని అన్నారు. బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలలో అవగాహన పెంచడానికి ఎస్‌పి, జిల్లాకు చెందిన తెలుగు సినీ నటుడు రఘు బాబు, పోలీస్ అధికారులు హెల్మెట్లు ధరించి పట్టణంలో మంగళవారం బైక్ ర్యాలీ చేపట్టారు. ముందు రఘు బాబు ఆర్‌టిసి బస్టాండ్ సిగ్నల్ సెంటర్ వద్ద వాహనదారులు, ప్రజలకు రహదారి భద్రత, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, అప్రమత్తంగా వ్యవహరిస్తూ డ్రైవింగ్ చేస్తే ప్రమాదాలు జరగవని అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి కర్నూల్ రోడ్ జంక్షన్, ఆర్‌టిసి బస్టాండ్, అద్దంకి బస్టాండ్, కొత్తపట్నం బస్టాండ్, నెల్లూరు బస్టాండ్ మీదగా మినీ స్టేడియంకు చేరుకొని అక్కడ విద్యార్థులకు హెల్మెట్ ధారణ విశిష్టత, డ్రగ్స్‌తో కలిగే అనర్థాలు, రోడ్డు సేఫ్టీ ప్రమాణాలు పాటించడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపటంతో ప్రమాదాలు జరిగి ఎక్కువ శాతం తలకు గాయం కావడంతో చనిపోతున్నారని అన్నారు. దీంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. ఈ విషయాన్ని గుర్తించి తప్పకుండా హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడపరాదన్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు గమ్మత్తును ఆస్వాదించేందుకు, మానసిక ఒత్తిడి, సమస్యలతో కొందరు, విద్యార్థులు కొత్త పరిచయాలు ద్వారా చెడు వ్యసనాలతో డ్రగ్స్ సేవించడంతో బానిసలై నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్సులో పేరు నమోదయ్యితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని చెప్పారు. పాస్‌పోర్ట్, వీసాల వంటివి రావని అన్నారు. సమాజంలో గౌరవం కోల్పోతారన్నారని సూచించారు. సినీ నటులు రఘు బాబు మాట్లాడుతూ ప్రాణం ఎంతో విలువైందని, తమపై కుటుంబం ఆధారపడి ఉంటుందనేది దృష్టిలో ఉంచుకొని హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణాలు చేయవద్దన్నారు. బాధ్యతా రాహిత్యంతో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదుకు తెచ్చుకోవద్దని సూచించారు. అనంతరం ఒంగోలు టౌన్ పరిధిలో ద్విచక్ర వాహనాలకు అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లతో ప్రజలకు అసౌకర్యం కలిగిస్తూ ధ్వని కాలుష్యానికి కారణమవుతున్న మాడిఫైడ్ సైలెన్సర్‌లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేశారు. కార్యక్రమంలో ఎఎస్‌పి (అడ్మిన్) కె నాగేశ్వరరావు, ఎఎస్‌పి (క్రైమ్) శ్రీధర్‌రావు, ఎఆర్ ఎఎస్‌పి అశోక్ బాబు, ఒంగోలు డిఎస్‌పి ఆర్ శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్‌పి చంద్రశేఖర్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు ట్రాఫిక్ సిఐ వై పాండు రంగారావు, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సిఐ శ్రీనివాసరావు, తాలూకా సిఐ అజయ్ కుమార్, ఆర్‌ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, ఒంగోలు టౌన్ ఎస్సైలు, సిబ్బంది నాగార్జున, హర్షిణి డిగ్రీ కాలేజీలు, పేస్, క్విజ్ ఇంజనీరింగ్ కాలేజీలు, ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భం దాల్చిన బాలిక

ప్రజాశక్తి-ముండ్లమూరు

మండలంలోని మారెళ్ళ ఎస్సీ కాలనీకి చెందిన బాలిక అదే పంచాయతీలోని గంగన్నపాలెం ఎస్సీ కాలనీకి చెందిన శ్రీరామ్ జాన్ హైడ్ అలియాస్ చెర్రీ అనే యువకుడు గ్రామానికి వచ్చి వెళుతు బాలి కతో పరిచయం ఏర్పర్చుకున్నాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో గ్రామంలోని జామాయిల్ తోటలోకి తీసు కెళ్లి నోరుమూసి బెదిరించి అత్యాచారం చేశాడని తెలి పారు. ఎవరికైనా చెప్తే బాలికను, ఆమె తల్లిదండ్రులను చంపుతానని బెదిరించాడని, ఎవరికీ చెప్పపోవడంతో బాలికపై పలుమార్లు అత్యాచారం చేశాడని తెలిపారు. 7 నెలల తర్వాత బాలిక నీరసంగా ఉండటం, పొట్ట ఎత్తుగా ఉండటంతో బాలిక తల్లి విషయం అడగగా జరిగిన ఘటనను తల్లికి చెప్పిందని, దీంతో ప్రైవేట్ హాస్పిటల్లో పరీక్షించుగా 7నెలలు గర్భిణీ అని వైద్యులు చెప్పారని తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ వై నాగరాజు ఫోక్సో కేసు నమోదు చేశారు.

డిఇఒ సుభద్రతో చర్చిస్తున్న యుటిఎఫ్ నాయకులు

సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో డిఈఓ సుభద్రతో పని సర్దు బాటుకు సంబంధించిన ఉపాధ్యాయుల సమస్యలపై మంగళవారం చర్చించారు. ప్రకాశం జిల్లాలో సర్దుబాటు అభ్యంతరాలను పరిష్కరించిన తరువాత మాత్రమే డివిజన్ లెవెల్ సర్దుబాటు చేయాలని కోరారు. ప్రిఫ్రేనిషియల్, స్పౌస్ కేటగిరిలోని ఉపాధ్యాయులను సర్దుబాటు నుండి మినహాయించాలని కోరారు. ఎఫ్‌ఎ −1 ప్రశ్న పత్రాన్ని స్థానిక స్కూల్ కాంప్లెక్స్ పరిధి నుండి ఆయా పాఠశాలకు పంపిణీ చేయాలని కోరారు. చీమకుర్తి ఉర్దూ ఎస్జీటీ సమస్యలు, పుల్లలచెరువు, ఎన్జీ పాడు మండలంలోని నిడమనూరు2, రెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల సమస్య పరిష్కరించాలని చర్చిం చారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి వీరాంజనేయులు, ఎస్ రవి, అబ్దుల్ హై, చిన్నస్వామి, నెల్లూరు వెంకటేశ్వరరావు, వై వెంకట్రావు, ఉమామహే శ్వరరావు, ఆర్ నారాయణ, జయరాజ్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే డేవిడ్‌రాజుకు కన్నీటి వీడ్కోలు

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజ్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు. డేవిడ్‌రాజు స్వగ్రామమైన నాగులు ప్పలపాడు మండలం మట్టిగుంట గ్రామంలో మంగళ వారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా డేవిడ్‌రాజు భౌతిక కాయాన్ని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాదు, మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకష్ణ మూర్తి,

అంత్యక్రియల్లో పాల్గొన్న మందా కృష్ణ మాదిగ

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ మాణిక్య వరప్రసాద్, కరణం బలరాం

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కష్ణ మాదిగ, కొమ్మూరి కనకారావు, కాకుమాను రాజశేఖర్, సిపిఎం మండల కార్యదర్శి టి. శ్రీకాంత్ , కాకాని సుబ్బారావు , యు. వెంకటేశ్వర్లు, ఎన్. రామారావు, పలువరు పాస్టర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

కనీస వసతులు లేని కేంద్రీయ విద్యాలయ

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పద్మావతి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల మండలంలోని సూర్యలంక కేంద్రీయ విద్యాల యంలో చదువుతున్న విద్యార్థులు ఈనెల 24న గుర్తు తెలియని పౌడరు మిశ్రమాన్ని పీల్చి అస్వ స్థతకు గురైన నేపథ్యంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి, ఇతర అధికారులు మంగ ళవారం విద్యాలయాన్ని సందర్శించారు. విద్యార్దులతో ముఖాముఖి మాట్లాడారు. జరిగిన సంఘటన విషయా లను అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు కమిషన్ సభ్యురాలు పద్మావతి ప్రెస్‌నోట్ విడుదల చేశారు. తమ తనిఖీల్లో భాగంగా కేంద్రీయ విద్యాలయం ప్రాంగణం మొత్తాన్ని పరిశీలించామని తెలిపారు. ప్రాంగణం అంతా అడవిలా ఉందని, తరగతి గదులు శుభ్రంగా లేవని, దుమ్ము పట్టి ఉన్నాయని పేర్కొన్నారు. అక్కడ చదువు తున్న విద్యార్థులను టీచర్లు కొడుతున్నట్లు (కార్పోరల్ పనిష్మెంట్) విద్యార్థులు కమీషన్ సభ్యులకు తెలిపారు. విద్యాలయంలో విద్యార్థులకు మంచినీటి సౌకర్యం లేదని, ఆరో ప్లాంట్ పనిచేయడం లేదని పరిశీలనలో వెల్లడైందన్నారు. కమిషనర్ సభ్యులు విద్యాలయ రికార్డులను చూపించాలని కోరితే ప్రిన్సిపాల్ కాలయాపన చేశారని తెలిపారు. ఒక్క అటెండన్స్ రిజిస్టర్ మాత్రమే చూపించి మిగతావి ఏమి లేవన్నారు. కమీషన్ సభ్యులు అడిగిన వివరాలు ఏమి చెప్పకుండా తమకు కలెక్టర్ చైర్ పర్సన్ కాదంటూ నిర్లక్ష్యంగా చెప్పారని తెలిపారు. విద్యాలయంలోని మంచినీటి ట్యాంకును సంవత్సరాల కాలంగా కడిగిన దాఖలా లేవని, తరగతి గదులు, లైబ్రరీ దుమ్ము పట్టి దుర్వాసన వస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ వైఖరి కారణంగా అక్కడి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు తన దష్టికి వచ్చిందన్నారు. అనంతరం ముత్తాయపాలెంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాల కమిటీ సభ్యులు పరిశీలించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఒంగోలు సిడబ్ల్యూసి సభ్యులు నీలిమ, గుంటూరు సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ప్రమీల, జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె ఉమా, ఐసిడిఎస్ సిడిపిఓ పార్వతి, సూపర్వైజర్ జ్యోతి, జిల్లా బాలల సంరక్షణ అధికారి పి పురుషోత్తంరావు, కౌన్సిలర్ విజయ రోజిలిన్ పాల్గొన్నారు.

విద్యార్థులతో రాష్ట్ర కమిషన్ సభ్యురాలు పద్మావతి

క్రొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న ఎల్ఐసి ఉద్యోగులు

దోషులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - చీరాల

కలకత్తాలో వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య కేసులో దోషలను కఠినంగా శిక్షించాలని భారతీయ జీవిత బీమా ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కలకత్తా ఘటనకు నిరసనగా యూనియన్ ఆధ్వర్యంలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం ఖండిస్తూ మంగళవారం నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడులు, అత్యాచా రాలు అరికట్టాలని కోరారు. వివిధ ఘటనల్లో దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. కార్యక్రమంలో ఐసిఇయు జిల్లా సెక్రటరీ ఆర్‌విఎస్ రామిరెడ్డి, బ్రాంచి సెక్రటరీ టి విజయకుమార్, బ్రాంచి ప్రెసిడెంట్ సిహెచ్ హరిప్రసాద్, మహిళా ఉద్యోగులు, ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గ్రామస్తులు

తిమ్మరాజుపాలెం గ్రామస్తుల ఆందోళన

ప్రజాశక్తి - పర్చూరు

వరద వచ్చినప్పుడు నీళ్ళు గ్రామంలోకి రాకుండ సులభంగా వెళ్లిపోయేలా నేలచప్టా వద్ద అండర్ టన్నెల్ నిర్మించాలని తిమ్మరాజుపాలెం గ్రామస్తులు మంగళవారం ఆందోళన చేశారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా నేలచప్టా వద్ద నీళ్ళు ప్రవహించేందుకు అధికారులు తూములను ఏర్పాటు చేశారు. వరదల సమయంలో ఎక్కువ నీటి ప్రవాహం వచ్చినప్పుడు తూముల గుండా నీళ ్ళ ప్రవహించవని గ్రామస్తులు వివరించారు. వరద ధాటికి నీళ్ళు గ్రామంలోకి వచ్చి మునిగిపోయే ప్రమాదం ఉందని భయాన్ని వ్యక్తం చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన తూములను వెంటనే తొలగించి వాటి స్థానంలో అండర్ టన్నెల్ ఏర్పాటు చేయాలని ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న స్థానిక తహశీల్దారు బ్రహ్మయ్య గ్రామస్తులతో మాట్లాడారు. జాతీయ రహదారి అధికారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు.

బాధితులకు సహాయం అందజేస్తున్న చల్లా రామయ్య

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కర్లపాలెంలో అగ్నిప్రమాదానికి గురైన బాధితులకు వైసిపి దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో నష్టపోయిన 9మంది బాధిత కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే పక్కా ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసీపీ కర్లపాలెం నాయకులు పఠాన్ షంషేర్, ఎండీ సాధిక్, తాతపూడి మనోహర్, కొక్కిలిగడ్డ రామరాజు, పసుపులేటి అంజి, ఆకురాతి విష్ణు పాల్గొన్నారు.

25 నుంచి నేత్రదాన పక్షోత్సవాలు

ఇన్‌ఛార్జి డిఎం,హెచ్‌ఒ డాక్టర్ పద్మజ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ఈనెల 25 నుంచి సెప్టెంబర్ 8 వరకూ నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పద్మజ తెలిపారు. స్థానిక డిఎం,హెచ్‌ఒ ఛాంబర్‌లో ఆప్తాల్మిక్ ఆఫీసర్స్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ నేత్రదాన పక్షోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ నళిని మాట్లాడుతూ దెబ్బ లేదా గాయం కావడం, పోషికాహార లోపం, అంటువ్యాధి సంభవించటం, రసాయనిక చర్యలతో జరిగే ప్రమాదాలు, వంశపారంపర్యం, ఆపరేషన్ తరువాత కాంప్లికేషన్స్ లేదా ఇన్‌ఫెక్షన్‌తో పోగొట్టుకున్న కంటి చూపును చికిత్స చేయడం ద్వారా తిరిగి పొందవచ్చునని తెలిపారు. దానం చేయబడిన నేత్రం ద్వారా కార్నియా మార్పిడి చేయవచ్చునని తెలిపారు. కళ్ళజోడు పెట్టుకునేవారు , మధుమేహం, అధిక బ్లడ్ ప్రెషర్, ఉబ్బసం వ్యాధులతో భాధపడేవారు కూడా నేత్రదానం చేయ వచ్చన్నారు. కంటి శుక్లాల (కేటరాక్ట్) ఆపరేషన్ చేయించుకున్న వారు సైతం నేత్రదానం చేయవచ్చన్నారు. దానం చేసేం దుకు కార్నియా స్వచ్ఛంగా, ఆరోగ్యాంగా ఉండాలన్నారు. మరణించిన ఇష్టమైన వ్యక్తుల కళ్ళని దానం చేయాలన్నారు. నేత్రదానం చేయడంతో ఇద్దరికీ కంటి చూపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆప్తాల్మిక్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ పద్మజ

సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా చర్యలు

కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సౌర విద్యుత్ వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పిఎం సూర్య ఘర్‌ముస్త్ బిజిలీ యోజన పథకం అమలుపై సంబంధిత అధికారులతో ప్రకాశం భవనంలో జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పథకం ఉద్దేశం, లక్ష్యాలు, గహాలు, కార్యాలయాలు, పరిశ్రమలలో సౌరవిద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసే విధానం, అందుబాటులోకి తెచ్చేందుకు అనుసరించాల్సిన విధానాన్ని గురించి కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం జిల్లాలో సౌర విద్యుత్ వినియోగ పరిస్థితి గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సౌర విద్యుత్ వినియోగంపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిసిపిడిసిఎల్ ఎస్‌ఇ సత్యనారాయణ,ఎల్‌డిఎం డి.రమేష్, డిఆర్‌డిఎ పీడీ టి. వసుంధర, జడ్‌పి సిఇఒ కె.మాధురి, నెడ్ క్యాప్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, విద్యుత్ శాఖ అధికారులు, సోలార్ పవర్ సిస్టం వెండర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

సిబ్బంది ఆరోగ్య సంరక్షణే ధ్యేయం : ఎస్‌పి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పోలీస్ సిబ్బంది ఆరోగ్య సంరక్షణే తమ ధ్యేయమని ఎస్‌పి ఎఆర్. దామోదర్ తెలిపారు. స్థానిక పోలీస్ కల్యాణ మండపంలో మహిళా పోలీసు సిబ్బంది, హోం గార్డ్స్ కుటుంబ సభ్యులు, డిపిఒ మహిళా సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులకు ఉచిత మెగా వైద్యశిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కేన్సర్ స్క్రీనింగ్ టెస్ట్, గైనకాలజీ, కార్డియాలజీ, అర్థోపెడిక్, డెర్మటాలజీ, డెంటల్,ఆప్తమాలజీ, పీడియాట్రిక్, షుగర్- థైరాయిడ్, న్యూరో, జనరల్ సర్జరీ, బిఎండి టెస్ట్, ఇసిజి, జనరల్ మెడిసిన్ విభాగాలకు చెందిన వైద్యులు 263 మహిళా సిబ్బందికి పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు అందజేశారు. మహిళలకు వచ్చే సెర్వికల్, గర్భాశయ మరియు ఇతర కేన్సర్ లక్షణాలు తీసు కోవాల్సిన జాగ్రత్తలు, హెచ్‌పిపి వ్యాక్సిన్‌పై డాక్టర్ ప్రతిమా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది వారి ఆరోగ్యం కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని, తెలిపారు. పోలీస్ ఐడి కార్డు ఉంటే 3 సంవత్సరాల పాటు రూ.100 ఒపి సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు గత మెడికల్ క్యాంపులో తెలియజేశారు. పోలీస్ ఐడి కార్డు ద్వారా 3 సంవత్సరాలపాటు ల్యాబ్ టెస్ట్‌లపై 30 శాతం, కంటి అద్దాలపై 25 శాతం రాయితీ అందిస్తామనివెంకట రమణ హాస్పిటల్స్ వైద్యులు తెలిపారు. ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ వైద్యులు కన్సల్టేషన్‌పై 50 శాతం, ల్యాబ్ పరీక్షలపై 25 శాతం డిస్కౌంట్ ప్రకటి ంచారు. ప్రసాద్ హాస్పిటల్స్ యాజమాన్యం ఈ మెడికల్ క్యాంపులో ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ఎఆర్ ఎఎస్‌పి అశోక్ బాబు, ఒంగోలు డిఎస్‌పి ఆర్. శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్‌పి చంద్రశేఖర్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, తాలూకా సిఐ అజయ్ కుమార్, ఆర్‌ఐలు రమేష్ కష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వైద్యులు ప్రతిమా, ఆంజనేయులు రెడ్డి, భారతి, వెంకట రవీంద్రారెడ్డి, ముప్పల జోత్స్న, శ్యామసుందరి, డాక్టర్ మన్నం వీరయ్య చౌదరి, వెంకట రమణ హాస్పిటల్ వైద్యులు సుబ్రహ్మణ్యేశ్వరి, సందీప్, ప్రసాద్ హాస్పిటల్ వైద్యులు జయ శేఖర్, త్రిలోచన్ సాయి, మహేష్ స్పయిన్ సెంటర్ వైద్యురాలు దివ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌పి దామోదర్